అన్ని జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్

- గోదాములపై సౌరశక్తి ప్యానెళ్లు
- అంతర్జాతీయ స్థాయిలో కోహెడ పండ్ల మార్కెట్.. ప్రణాళికలు సిద్ధం చేయండి • ఖమ్మం మార్కెట్ యార్డు ఆధునీకరణకు చర్యలు
- టెస్కో ద్వారా శానిటరీ నాప్‌కిన్‌ల తయారీ యూనిట్లు
- అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు

రాష్ట్రవ్యాప్తంగా యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశం

కులు జి.లక్ష్మీ బాయి పాల్గొన్నారు.

ఖమ్మం మార్కెట్ యార్డుపై మంత్రి సమీక్ష

రైతాంగం సౌకర్యార్థం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును అంతర్జాతీయ ప్రమాణాలతో అధునికీకరించేలా చర్యలు తీసుకోవాలని ఇప్పుడు సౌరశక్తి ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో తరుచూ సంభవిస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్ కిన్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయనున్నామని ప్రకటించారు. బుగ్గపాపు మెగా టెక్స్‌టైల్ పార్కులో వచ్చే నెలలో పరిశ్రమ ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం చాలా ప్రాధాన్యత కలిగిన అంశమని పైన ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, ఇదే అంశంపై అధికారులతో చర్చించామని, ఆహార భద్రత పెంచడంతో పాటు రైతులకు ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

మనతెలంగాణ/హైదరాబాద్: కోహెడ పండ్ల మార్కెట్ యార్డ్ నుంచి అంతర్జాతీయంగా ఎగుమతులు జరిపే విధంగా చర్యలు చేపట్టనున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ మేరకు అనసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశుభ్ర కార్యదర్శి అయేషా ఖానమ్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు అలుగు వర్షిణి, ఉద్యాన శాఖ సంచాలకులు అకోర్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఇ.వెంకట్ రెడ్డి, జిల్లా శాఖ అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీ ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలి

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి టీజీజేఎల్‌ఏ విజ్ఞప్తి

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని కోరుతూ తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ ఆఫీసియేషన్(టీజీజేఎల్ఏ) ప్రతినిధులు శుక్రవారం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఇంద్రా వెండటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిని కలిసిన వారిలో సంఘం నాయకులు రాచకొండ కృష్ణ గౌడ్, ఆంగయ్య తదితరులు ఉన్నారు.

ఇథనాల్ కోసం కొత్తరకం జొన్నపై పరిశోధనలు

మనతెలంగాణ/హైదరాబాద్: తియ్యటి తొన్న పంట సాగుపై వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రత్యేక దృష్టిపెట్టారు. పెట్రోల్ డిమాండును తగ్గించే దిశగా ప్రభుత్వం ఇథనాల్ మిశ్రమాన్ని పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇథనాల్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించారు. తియ్యటి తొన్నలతో ఇథనాల్ ఉత్పత్తి చేసే అవకాశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తున్నారు. ఇప్పటికే తొన్నల నుంచి ఇథనాల్ తయారీ ప్రక్రియ ఎలా ఉంటుందనే అంశంపై ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చారు. ఈ ప్రక్రియలో ఎంత విస్తీర్ణంలో తొన్నల సాగు చేస్తే ఎంత ఇథనాల్ ఉత్పత్తి అవుతుందనే అంశంపై ఒక అంచనా